ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
26 జనవరి
2025




# సమారిటన్ పబ్లిక్ స్కూల్స్‌లో జీవ నైపుణ్యాలపై అవగాహన






**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ నందు, జనవరి 25, శనివారం నర్సరీ నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకమైన మరియు స్ఫూర్తిదాయకమైన పోట్లక్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఆహ్లాదకరమైన కార్యక్రమం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి, కూటుకట్టుగా పనిచేయడం యొక్క విలువను అభివృద్ధి చేయడానికి, మరియు పంచుకోవడం యొక్క ఆనందాన్ని జరుపుకోవడానికి రూపుదిద్దుకుందని వైస్ చైర్మన్ విద్యారత్న డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. వంట ద్వారా నేర్చుకోవడం మా హోలిస్టిక్ ఎడ్యుకేషన్ లక్ష్యాలకు అనుగుణంగా, ఈ కార్యక్రమం వంటను కీలక జీవన నైపుణ్యంగా ప్రచారం చేస్తుంది. 6వ తరగతి నుండి పై విద్యార్థులు, వారి తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో పంచుకోవడానికి శాకాహారి వంటకాలను స్వయంగా సిద్ధం చేయడంలో క్రియాశీలంగా పాల్గొంటారు. ఈ చేతిపనిలో పాల్గొనడం వారికి ఆలోచన, సృజనాత్మకత, మరియు బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నేర్పుతుంది.

**వైస్ చైర్మన్ డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి సందేశం**

మా ప్రియమైన వైస్ చైర్మన్, డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు చూపిస్తున్న ఉత్సాహం మరియు అంకితభావంపై తన గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ తరహా కార్యక్రమాలు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే కాకుండా, సముదాయ భావన కూడా పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు బోధనా సిబ్బంది మధ్య సంయుక్త శక్తిని ప్రశంసిస్తూ, ఇతర పాఠశాలలకు ఆదర్శప్రాయమైన చర్యగా ఈ కార్యక్రమాన్ని అభివర్ణించారు.

**తరగతి స్థాయి ప్రోత్సాహం**

ఈ పోట్లక్ ఈవెంట్ అన్ని తరగతుల కోసం ఆదర్శప్రాయంగా నిలుస్తుంది:

నర్సరీ నుండి 5వ తరగతి వరకు: చిన్న విద్యార్థులు, తమ తల్లిదండ్రుల సహకారంతో, సాధారణమైన శాకాహార వంటకాలను తీసుకువస్తారు. వారి ఆహారంలో పాల్గొనే ఆనందాన్ని, ఉత్సాహాన్ని, మరియు ఆహారం పట్ల కుతూహలాన్ని పెంపొందించడానికి ఇది అవకాశాన్ని కల్పిస్తుంది.

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు: పెద్ద విద్యార్థులు, వంటలో నాయకత్వం తీసుకుంటారు. వారి తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో, పాక్షికంగా వంటకాల్లో సృజనాత్మకత మరియు ఆహార ప్రదర్శన పట్ల ఆసక్తిని అభివృద్ధి చేస్తారు.

**సంయుక్త వంట భవనం**

ఈ పోట్లక్ ఈవెంట్ మా పాఠశాలను వంటక వైవిధ్యానికి కేంద్రంగా మార్చుతుంది. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వారి వంటక సంప్రదాయాలను మరియు రుచులను అందంగా ప్రదర్శిస్తారు. సూక్ష్మంగా ఏర్పాటుచేసిన బఫే స్టైల్ లంచ్ ద్వారా విద్యార్థులు సేవా భావన, కృతజ్ఞత, మరియు సమైక్యత యొక్క విలువలను నేర్చుకుంటారు.

**ఆరోగ్యకరమైన మరియు ఆనందభరితమైన అనుభవం**

ఈ పోట్లక్ ఈవెంట్ ఆహారానికి మాత్రమే పరిమితం కాదుబీ ఆరోగ్యకరమైన ఆహారం, గృహ వంటకాలు, మరియు జాగ్రత్తగల ఆహారపు అలవాట్లను పెంచడానికి ఇది అంకితం చేయబడింది. విద్యార్థులు సమతుల ఆహారం ప్రాముఖ్యతను మరియు సంకల్పిత ఆహార ఎంపికలను తెలుసుకునేలా ప్రోత్సహించడం మా లక్ష్యం.

మా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడంలో భాగస్వామ్యమైనందుకు తల్లిదండ్రులకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. పిల్లలను అన్వేషించడానికి, సృష్టించడానికి, మరియు పంచుకోవడానికి ప్రోత్సహిద్దాం, మరియు సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ పోట్లక్ ఈవెంట్‌లో అందమైన జ్ఞాపకాలను సృష్టిద్దాం. ఈ రుచికరమైన మరియు స్ఫూర్తిదాయకమైన ఉత్సవంలో భాగస్వామ్యం కావడానికి మీ అందరినీ ఆహ్వానిస్తున్నాము!

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం యాదగిరిగుట్టలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రజలకు సూచించారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ నరసింహరావు, ఎంపీవో సలీం, ఆర్ఐ విజయసింహారెడ్డి, పలు గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.

# వైభవంగా ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్ లో శనివారం నాడు PG-II,PP-I,PP-II విద్యార్థులకు ముందస్తుగా గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు లోటస్ ల్యాప్ వండర్ కిడ్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోటస్ ల్యాప్ విద్యాసంస్థల చైర్మన్ ,తెలంగాణ గ్రీన్ స్కూల్స్ అంబాసిడర్, విద్యారత్న, లయన్, డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాధాన్యతను భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని గురించి వివరించడం జరిగింది. రాజ్యాంగం మనకు అందించిన న్యాయం స్వేచ్ఛ సమానత్వం మరియు బంధుత్వం వంటి విలువలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని చెప్పడం జరిగింది. లోటస్ ల్యాప్ పాఠశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పిస్తామని వివరించడం జరిగింది.. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో రావడం




జరిగింది ఈ సందర్భంగా .విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, ఆహుతులను అలరించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన లోటస్ ల్యాబ్ వండర్ కిడ్స్ కార్యక్రమంలో భాగంగా PP-II విద్యార్థులు ఆసియా ఖండంలో ఉన్న 30 దేశాలు మరియు వాటి రాజధానుల పేర్లను అవలీలగా చెప్పడం జరిగింది. ఇది చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాశ్చర్యాలకు లోనవ్వడం జరిగింది. తిరిగి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు దేశాల యొక్క రాజధానుల పేర్లను చెప్పమని అడగడంతో వారి తల్లిదండ్రులు చెప్పలేకపోవడం మరియు తమ పిల్లలను చూసి చాలా ఆనంద పడడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలకు పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోPG-II,PP-I విద్యార్థులు కూడా మన దేశంలోని రాష్ట్రాలు మరియు వాటి రాజధానుల పేర్లను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి గారు మాట్లాడుతూ మా లోటస్ ల్యాప్ పాఠశాల విద్యార్థులు సాధన చేస్తే ఏదైనా సాధించగలరు అని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ షాను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.






